31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

బుధవారం,ఆగస్టు 05,2026 | పేజీలు : 8

## మానవత్వం చాటుకున్న మంత్రి అడ్లూరి

- ప్రమాద సమయం నుంచి అంత్యక్రియల వరకు అండగా
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం, ఇందిరమ్మ ఇళ్లు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 4:** రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్‌కుమార్ మరోమారు తన మానవ త్వాన్ని చాటుకున్నారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలం వడ్డెర కాలనీ ప్రభు త్వ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు మరణించిన విషయం తెలిసినప్పటి నుంచి విద్యార్థుల అంత్యక్రియలు పూర్తి అయ్యే వరకు జగిత్యాల జిల్లా అధికారు లను అప్రమత్తం చూస్తూ అడుగడుగునా బాధిత కుటుంబాలకు అండగా నిలి చారు. జగిత్యాల రూరల్ మండలం టీఆ ర్ నగర్‌కి చెందిన సుశాంత్ 4వ తరగతి, నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ కి చెందిన విష్ణు 5వ తరగతి విద్యార్థులు మల్యాల ఎస్సీ హాస్టల్ లో ఉంటూ వడ్డెర కాలని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు బయటకు వెళ్లి ప్రమాద వశాత్తు నీటికుంటలో పడి మృతి చెందిన -మిగతా 2లో



## బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- నేరాల నియంత్రణ, విజిబుల్ పోలీసింగ్, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్

**చురకలు విలేకరి, మెట్‌పల్లి ఆగస్టు 4:** బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, నేరాల నియంత్రణ, విజిబుల్ పోలీసింగ్, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి మరియు ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించే క్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం మెట్పల్లి పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్లో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, బీట్ వ్యవస్థ అమలు మరియు రౌడీషీటర్లు, నేరస్తులపై ఉంచిన నిఘా అంశాలను ఎస్పీ క్షుణ్ణంగా సమీక్షిం చారు. అలాగే స్టేషన్ పరిసరాల పరిశు భ్రతను, ప్రజలకు అందుతున్న సేవలను ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి జాప్యం చేయకుండా -మిగతా 2లో

## అభివృద్ధి, సంక్షేమాల అమలులో వేగం పెంచాలి

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార , గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**



**చురకలు ప్రతినిధి, కమాన్‌పూర్ (మంచిర్యాల)ఆగస్టు 4** మంచిర్యాల జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలలో వేగం పెంచి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందేలా సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార , గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల బి 1 క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ సతీష్ కుమార్, మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల కమిషనర్లు రాజలింగు, మురళీకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ జిల్లాలో సి.ఎస్.ఆర్., డి.ఎం.ఎఫ్.టి. నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో సుమారు 100 కోట్ల రూపాయల వ్యయంతో నీటి ట్యాంకులు, పైప్‌లైన్‌ల నిర్మాణ పనులు చేపడుతున్నామని, ప్రతి ఇంటికీ సురక్షితమైన త్రాగునీటిని అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి ప్రాంతంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి దాదాపు 95 శాతం చెల్లింపులు చేయడం జరిగిందని, మిగిలిన పనులను కూడా వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సౌకర్యార్థం సెంట్రల్ లైటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో భాగంగా సోలార్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లను కేటాయించడం జరుగుతుందని, ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం చేపట్టిన వైకుంఠధామాల నిర్మాణ పనులు సుమారు 50 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కబరస్థాన్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని ఎంఎన్ఆర్ గార్డెన్ నుండి శ్రీనివాస గార్డెన్ వరకు సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు రాత్రి వేళలలో మెరుగైన రవాణా, భద్రతా సౌకర్యాలు కల్పించే విధంగా లైటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నగర అభివృద్ధి నిధులతో మున్సిపల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులతో పాటు ప్రజా సంక్షే మ కార్యక్రమాలను చేపట్టడం జరుగు తుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా సి.సి. రోడ్లు, మురుగు కాలువల వ్యవస్థ, -మిగతా 2లో

## పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి

- మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలపై ఆరా
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి నాణ్యత పరిశీలన
- పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్





**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం ఆగస్టు (04) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాలను స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా కేజీబీవీ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే తరగతి గదులు, వసతి గృహాలు, వంటశాల, తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్లు, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల హాజరు నమోదు పుస్తకాలు, ఉపాధ్యాయుల విధుల నిర్వహణ, విద్యా బోధనకు సంబంధించిన రికార్డులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించిన ఎమ్మెల్యే వారి చదువులు, భవిష్యత్ లక్ష్యాలు, -మిగతా 2లో

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఆగష్టు 4:** మండల ప్రజలకు ప్రభుత్వ వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలనీ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఒపి సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్, ల్యాబ్ రికార్డ్స్, ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసిలను పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకుని వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని ఆయన ఆదేశించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో వర్షాకాలం వ్యాధుల పట్ల డెంగ్యూ, వైరల్ ఫీవర్లకు పాముకాటు, కుక్క కాటు, కోతుల వల్ల ప్రమాదం జరిగితే సంబంధిత మందులు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోని వున్న మంచినీటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆర్డీవో న౦సింహ రావు, జిల్లా వైద్యాధికారి సుజాత, ఎమ్మార్వో, రాంచందర్, మండల వైద్యాధికారి వాహిని, ఎంపిడివో శ్రీకాంత్, ఎంపీవో మహేశ్వర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1 ధర్నా విజయవంతం చేయండి

### -పిఆర్టియు పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్



**చురకలుప్రతినిధి, కమాన్పూర్ ఆగస్టు 4 :** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం, ప్రధానంగా సిపిఎస్ రద్దు. పిఆర్సి అమలు. కోరుతూ హైదరాబాద్ లో నిర్వహించ బోయో ధర్నా కార్యక్రమం లో అధిక సంఖ్యలో పాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాస్ కోరారు. అదేవిదంగా పెండింగ్ సమస్య ల విషయం లో రాష్ట్ర శాఖ, ఎం ఎల్ సి సహకారం తో పెద్ద పల్లి జిల్లా శాఖ పరిష్కారం దిశగా కృషి చేస్తుంది అని అన్నారు. ఈ రోజు పాలకుర్తి మండలం లోని పలు పాఠశాల ల లో సభ్య త్వ నమోదు కార్యక్రమం లో భాగంగా పలు పాఠశాల లు సందర్శించి వివిధ పాఠశాల ల్లో ఉపాధ్యాయుల ను ఉద్దేశించి మాట్లాడారు. మండల శాఖ అధ్యక్షులు దొమ్మటి రాజేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీరాముల రాజయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముడుతనపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ పిలుపు



**చురకలు ప్రతినిధి నిర్మల్, ఆగష్టు, 04 :** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు ప్రజల్లో సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి నెల మొదటి బుధవారం నిర్మల్ జిల్లాలో " సైబర్ జాగృతి దివస్ " కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు. ఈ నెల స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని "సురక్షా కా తిరంగా"తో సైబర్ మోసాలపై ప్రజల్లో చైతన్యం" అనే సందేశంతో ప్రత్యేక సైబర్ జాగృతి దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో రూపొందించిన సైబర్ భద్రత అవగాహన పోస్టర్లను ఎస్పీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా నకిలీ ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ యాప్‌లు, అధిక లాభాల పేరుతో వచ్చే ప్రకటనలు, ప్రముఖుల ఫొటోలు, మార్ఫింగ్/ మానిప్యులేటెడ్ వీడియోలు, నకిలీ సంస్థల పేర్లు, లోగోలతో వచ్చే పెట్టుబడి ప్రకటనలను నమ్మవద్దని హెచ్చరించారు. కేవలం ఆకర్షణీయమైన ప్రకటనలు లేదా ప్రముఖుల పేర్లను చూసి డబ్బులు బదిలీ చేయవద్దన్నారు. ప్రతి ఒక్కరూ పాటించాలని, సైబర్ నేరాలపై అవగాహనే సైబర్ మోసాల నుంచి రక్షణకు అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. సైబర్ మోసానికి గురైనట్లు గుర్తించిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించి, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ. జానకి షర్మిలతో పాటు భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, నిర్మల్ టౌన్ సీఐ సమ్మయ్య, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ రమణ, ఆర్ఐ రామ్ నిరంజన్ పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి.. గల్లీ లీడర్ లా మాట్లాడటం తగదు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 4 :** కేంద్ర హోం శాఖ సహాయం మంత్రి బండి సంజయ్ తన హోదా కు తగ్గట్టు మాట్లాడటం లేదు ఒక చిన్న చిల్లర లీడర్ వలె కేంద్ర మంత్రి అయి ఉండి మాట్లాడటం సిగ్గు చేటు అని జిల్లా కాంగ్రెస్ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ ముస్లిం మైనారిటీ ల పక్షాన ఖండించారు. మొన్న హైదరాబాద్ లో బోనాల పండుగ సందర్బంగా అక్కడకు వెళ్లి ముస్లిం లకు రంజాన్ పండుగకు 33 కోట్లు ఇచ్చారు బోనాలకు 20 కోట్లు ఇచ్చారు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం కాంగ్రెస్ పార్టీ అని 88 శాతం హిందువులు ఉన్నారు ముస్లిం లు 12 శాతం ఉన్నారు అని దిగజారిన వాఖ్యలు చెయ్యడం నీకు తగదు సంజయ్ అన్న ఎవరైనా దేవుని దగ్గరికి వెళ్ళినప్పుడు అందరు మంచిగుండాలి వర్షాలు మంచిగా కుర్వలి రైతులు మంచిగా ఉండాలి పంటలు మంచిగా పండాలి అని మొక్కాలి కాని కుళ్ళు మనుసుతో చెడుగా మాట్లాడటం ఒకసారి ఏమో 80 శాతం అంట్టావు మరిసారి ఏమో 88 శాతం అంట్టావు ఎప్పుడు ఏమి మాట్లాడాలో ని అతి తెలివి బుర్రకు త్వరగా చేరడం లేదన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాల అమలులో వేగం పెంచాలి

**మొదటి పేజీ తరువాయి.....** నీటి ట్యాంకులు, విద్యుత్ స్తంభాలు తదితర మౌలిక వసతుల పనులను చేపడుతున్నా మని తెలిపారు. మున్సిపల్, రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీరాజ్, విద్యుత్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, గృహ నిర్మాణ శాఖల అధికారులతో ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని, అభివృద్ధి పనులలో జాప్యం లేకుండా నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుత్తేదారులకు కేటాయించిన పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను స్వీకరించి, ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు సిఫారసు చేస్తూ, సమస్యలను నిబంధనల మేరకు పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అందుబాటులో ఉండాలని, ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి సకాలంలో పరిష్కారం చూపేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి

**మొదటి పేజీ తరువాయి...**పాఠశాలలో ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి జరుగుతోందన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించిన ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజన నాణ్యత, మెనూ అమలు, వంటశాల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తహశీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో సీహెచ్ గణేష్, సర్పంచ్ బద్దం గోపి, ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్, ప్రత్యేక అధికారి రజిత, ప్రధానోపాధ్యాయులు రాజన్న,నాయకులు పాల్గొన్నారు.

## బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**మొదటి పేజీ తరువాయి....** తక్షణమే స్పందించాలని, పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని తెలిపారు. ప్రజలకు భద్రతాభావం కల్పించడంలో విజిబుల్ పోలీసింగ్ కీలకమని, సిబ్బంది వద్ద తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. నేరాలను ముందస్తుగానే అరికట్టేందుకు ఇంటెలిజెన్స్ సేకరణ, బీట్ వ్యవస్థ, రాత్రి గస్తీ, వాహన తనిఖీలు మరియు సీసీ కెమెరాల వినియోగాన్ని పెంచాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు, జైలు నుండి విడుదలైన నేరస్థుల కదలికలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి నిషేధిత పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై జీరో టాలరెన్స్ విధానాన్ని అమలు చేయాలని, యువత డ్రగ్స్ బారిన పడకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఆన్లైన్ మోసాలు, ఓటీపీ, కేవైసీ మోసాలు, ఫేక్ ఇన్వెస్ట్మెంట్ యాప్లు మరియు డిజిటల్ అరెస్ట్ వంటి నయా మోసాలపై గ్రామాలు, విద్యాసంస్థల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్లు చేపట్టాలని, ప్రమాదకర డ్రైవింగ్, మైనర్ల డ్రైవింగ్ మరియు మోడిఫైడ్ సైలెన్సర్ల వాడకంపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్పీ వెంట డిఎస్పి రాములు, ఎస్ఐ కిరణ్ కుమార్, రాజు నాయక్ సిబ్బంది ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న..

**మొదటి పేజీ తరువాయి....**విషయం తెలిసిందే. విద్యార్థుల మృతి పై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచారం వ్యక్తం చేసి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపి చేతులు దులుపుకోలేదు.. బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రభుత్వం తరపున రూ. 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం, కుటుంబంలో ఒకరికి అవుట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే విధానంగా చర్యలు తీసుకుంటామని విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. అంతేకాకుండా తక్షణ సహాయం కింద ప్రభుత్వం తరపున రూ. 25వేల నగదు సహాయం అందించడంతోపాటు మృతదేహాలను జగిత్యాల నుండి వారి ఇంటికి తరలించడానికి అవసరమైన అంబులెన్స్ ప్రభుత్వం ద్వారా ఇప్పించారు. అంతర్ రాష్ట్ర పర్యటనలో ఉన్నప్పటికీ అనుకూలం బాధిత కుటుంబాలను సహాయం అందించాలని అధికారులను అప్రమత్తం చేస్తు మంత్రి అడ్లూరి తీసుకున్న చర్యల పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

# స్వర్ణ ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదల

### బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి నిర్మల్, ఆగస్టు 04 :** బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో స్వర్ణ ప్రాజెక్టు నుంచి జౌళి నాలా ద్వారా 80 క్యూసెక్కులు, లెఫ్ట్ కెనాల్ ద్వారా 20 క్యూసెక్కుల నీటిని మొత్తంగా 100 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాల పంట పొలాలకు సాగునీటి అవసరాల నిమిత్తం విడుదల చేశారు. వ్యవసాయానికి సాగునీరు అత్యంత కీలకమైన నేపథ్యంలో, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టు కెనాల్ ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ నీటి విడుదలతో దిగువ ప్రాంతాల్లోని వేల ఎకరాల పంటలకు సాగునీటి అందుబాటు మెరుగుపడి, రైతులు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. స్వర్ణ ప్రాజెక్టు గేట్ల లీకేజీలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నీటి వృథాను నివారిస్తూ, సాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రాజెక్టు నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా, వ్యవసాయానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో మరియు సాగునీటి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ రైతులకు అండగా నిలుస్తున్నామని, రైతుల అవసరాన్ని బట్టి రానున్న రోజుల్లో ఈ నీటి విడుదలను పెంచనున్నట్లు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు ఇరిగేషన్ శాఖ అధికారులు, రైతులు, పరిసర గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 4 :** సాధారణ తనిఖీలో భాగంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంప్ లో గల ఈవీఎంలను భద్రపరిచిన గోదాంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రతినెల ఈవీఎంలను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. గోదాం వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. ఈ పర్యవేక్షణలో జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



**చురకలు విలేకరి,మెట్ పల్లి, ఆగస్టు 4 :** మెట్ పల్లి మండలంలో సాగు చేసిన మొక్కజొన్న పంటను కరీంనగర్ పరిశోధనా స్థానానికి చెందిన వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.బి.రాంప్రసాద్, డా.ఇ.రజనీకాంత్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చేనులో అక్కడక్కడా మొక్కజొన్న మొక్కలు ఎండిపోవడాన్ని శాస్త్రవేత్తలు గమనించారు. ఇది భూమిలో ఉండే శిలీంధ్రం వల్ల వస్తుందని వారు వివరించారు. ?పంటలో ఈ లక్షణాలు గమనించిన వెంటనే రైతులు నివారణ చర్యలు చేపట్టాలని శాస్త్రవేత్తలు సూచించారు. ప్రొపికొనాజోల్ లేదా వాలిడామైసిన్ లీటరు నీటికి 2 మి.లీ. చొప్పున కలిపి, మొక్క మొదళ్ళు అలాగే వేళ్ళు బాగా తడిచేలా పిచికారీ చేయాలి.?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూడూరు తిరుపతి, వ్యవసాయ అధికారి ఎ. దీపిక, ఏఈఓ మమతతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## వెల్లుల ఎల్లమ్మ హుండీ లెక్కింపు



**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 4 :** దేవాదాయ ధర్మాదాయ శాఖ అధీనంలో మండలంలోని వెల్లుల్ల ఎల్లమ్మ జాతర హౌండి లెక్కింపు మంగళవారం జరిపినట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారి కే.కాంత రెడ్డి తెలిపారు. ఈ మేరకు వివిధ సేవ టికెట్స్ ద్వారా వచ్చిన ఆదాయము 20850 మరియు అమ్మవారి హుండీల ద్వారా 19794 రాగ మొత్తం ఆదాయం 40644 వచ్చినట్లు తెలిపారు. ఇందుకు మెట్పల్లి పోలీస్ శాఖ వారు భక్తులకు ప్రయాణికులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య రాకుండా పర్యవేక్షణ జరూపాగా భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా దేవాలయం నిర్వాహణ జరిపినట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారి కే.కాంత రెడ్డి తెలిపారు. ఇందులో డిప్యూటేషన్ స్టాఫ్ కల్వకుంట్ల అనిల్ రావు కూకట్ల రాజేందర్ గుంటుక శివ కేశవ్ మృత నర్సవ్వ పాల్గొన్నారు.

# మొదటి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు ఇవ్వాలి

**-అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలలో**
**-తిమ్మాపూర్ సర్పంచ్ బస శ్రావణ్**





**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (04) :** మొదటి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు ఇవ్వాలని తిమ్మాపూర్ సర్పంచ్ బస శ్రావణ్ అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మంగళవారం అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడీ టిచర్లు రాజేశుని గిరిజ, మర్రిగడ్డ రత్నమాలలు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రసాన చేసీ పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ శ్రావణ్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత,శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలు అందించే ప్రయోజనాలు వివరించారు. పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు ఇవ్వడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తల్లి మరియు బిడ్డ ఆరోగ్య పరిరక్షణలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. మొదటి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముఖెర సతిష్, ఎఎన్ ఎం సలిమున్నిష,పంచాయతీ కార్యదర్శి సుమలత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సంక్షేమానికి సేవా సంస్థలు తోడ్పడాలి

**-అమ్మకపేట్‌లోని మిచ్చమ్మ చారిటబుల్ ట్రస్ట్‌ను సందర్శనలో**
**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడి) రాజా గౌడ్**




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (04) :** సమాజంలోని నిరుపేద, అనాథ, ఆపన్నహస్తం అవసరమైన పిల్లల సంక్షేమానికి సేవా సంస్థలు మరింత బాధ్యతతో పనిచేయాలని అదనపు జిల్లా కలెక్టర్ (లోకల్ బాడీస్) రాజా గౌడ్ అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం అమ్మకపేట గ్రామంలోని మిచ్చమ్మ చారిటబుల్ ట్రస్ట్ ను మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ లో నివసిస్తున్న చిన్నారులతో మాట్లాడి వారి విద్య, ఆరోగ్యం, ఆహారం, వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, వారి భవిష్యత్తు అభివృద్ధికి విద్యతో పాటు నైతిక విలువలను కూడా పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ, ట్రస్ట్‌లోని ప్రతి చిన్నారికి సురక్షితమైన, ఆప్యాయతతో కూడిన కుటుంబ వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, విద్యాభివృద్ధిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. మిచ్చమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించిన రాజా గౌడ్,సమాజంలో వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తున్న ఇలాంటి సంస్థలు మరింత ముందుకు రావాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన పిల్లలకు చేరేలా అధికారులు,ట్రస్ట్ నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ట్రస్ట్ ఆవరణ,వసతి గదులు, వంట శాల,పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ట్రస్ట్ నిర్వహణ, లబ్ధిదారుల వివరాలు, సేవా కార్యక్రమాలపై పూర్తి సమాచారం సేకరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో సిహెచ్ గణేష్, ఎంఈఓ ఎ.వి. రామకృష్ణ రాజు, అమ్మకపేట సర్పంచ్ కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ జె.ఎన్. వెంకట్, మాజీ జడ్పీటీసీ జె.ఎన్. సునీత, బాలల సంరక్షణ శాఖ అధికారులు, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (04) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని ఎర్దండి ,గోదూర్, వర్షకొండ, ఇబ్రహీంపట్నం గ్రామలలో మంగళవారం ఇబ్రహింపట్నంలో ఎంపిడిఓ గణేష్, గోదుర్ లో తహశీల్దార్ వరప్రసాద్, ఎర్దండిలో ఎఓ రాజ్ కుమార్ ,వర్షకొండలో ఎంపీఓ రామకృష్ణ రాజు ల అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. ఈసందర్భంగా అదికారులు మాట్లాడుతూ వాతావరణంలో ఎల్నినో ప్రభావం వల్ల ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఎర్పాటు చెసుకోవలని, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, స్వచ్ఛభారత్ సుచనలు, జలసిరి వంటి అంశాల పైన, ఎల్నినో ప్రభావం ద్వారా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎస్ బి యం స్వచ్ఛ భారత్ లో గల ప్రతి గ్రామం లో నాలుగు రకలా చెత్త డబ్బాలు తడి, పొడి,శానిటరీ చెత్త, ప్రత్యేక జాగ్రత్త అని ఉంటాయని వాటిని ఏ విధముగా వాడాలో ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక లో చేయాలవల్సిన పనులు వాటీ వివరాములు చర్చించారు. జలసీరి వల్ల మనం నీటిని భవిష్యత్తులో ఏ విధముగా ఉపయోగపడుతుందో వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లు బద్దం గోఫి, బండి రాజేష్, కల్లెడ గంగాధర్, పోనుకంటి వెంకట్ , ఉపసర్పంచ్ లు నాంపల్లి రమేష్, ఓంకారి లక్ష్మణ్, తెడ్డు రాజరెడ్డి అయా శాఖల అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి చదువుకు అండగా ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్



చురకలు విలేకరి, మల్యాల, ఆగస్టు 4 : ఆర్థిక ఇబ్బందులతో చదువు మధ్యలోనే నిలిచిపోయిన ఓ విద్యార్థికి అండగా నిలిచి అతని విద్యాభ్యాసం కొనసాగేందుకు సహకరించిన మానవత్వాన్ని ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ చాటిచెప్పారు.కరీంనగర్ సమీపంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన గుర్రం తిరుపతి గౌడ్, ఆయన భార్య లక్ష్మి గత మూడేళ్లుగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారి కుమారుడు రాజేష్ తంగళ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతుండగా కుటుంబ పరిస్థితుల వల్ల చదువును మధ్యలోనే నిలిపివేసి తల్లిదండ్రుల వద్దకు కొండగట్టుకు వచ్చాడు. అనంతరం చిన్నచిన్న దుకాణాల్లో పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.ఈ విషయాన్ని గమనించిన ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ విద్యార్థిని పిలిపించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం తంగళ్లపల్లి పాఠశాల నుంచి టీసీ, ఇతర విద్యా ధ్రువపత్రాలు తెప్పించి, ఓ ఉపాధ్యాయుడి సహకారంతో ఆరెపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో తిరిగి చేర్పించారు. రాజేష్ ఇటీవల పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ప్రస్తుతం కరీంనగర్‌లోని సైన్స్ విభాగంలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు.ఈ సందర్భంగా ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ రాజేష్ కుటుంబాన్ని పిలిపించి మూడు జతల దుస్తులు, ఒక డ్రెస్సు, రూ. 1,000 నగదు అందజేశారు. అలాగే టీసీ సర్టిఫికెట్లు తెచ్చుకునేందుకు వెళ్లిన సమయంలో కూడా ప్రయాణ ఖర్చుల కోసం ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు.ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ చేసిన సేవాభావాన్ని స్థానికులు అభినందించారు.

## ఎమ్మెల్యే పరామర్శ



చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 4 : రాయికల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ లు మ్యాకల కాంతారావు,మ్యాకల రమేష్ ల సోదరుడు మ్యాకల గంగాధర్ మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరి వెంట సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు,పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్, సర్పంచ్ బెజ్జంకి మోహన్,నాయకులు గంధ్ర అచ్యుతరావు,గన్నె రాజారెడ్డి, సుదవేణి మురళి,సింగని రమేష్,మహేందర్ బాబు,తంగేళ్ల రమేష్,మొఖిద్, తిరుపతి గౌడ్,నిమ్మల శేఖర్,విజయ్, తదితరులున్నారు.

## చిదుగు గోవర్ధన్ గౌడ్‌కు పరామర్శ



చురకలు ప్రతినిధి, ఎల్లారెడ్డి పేట ఆగస్టు 04 : రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిదుగు గోవర్ధన్ గౌడ్ అల్లుడు ఆకాష్ గౌడ్ మహారాష్ట్రలోని శ్రీరాంపూర్‌లో ఇటీవల జరిగిన హత్య కేసులో మరణించారు.బొప్పాపూర్ గ్రామానికి చెందిన ముదిరాజులు మంగళవారం కొంపల్లి లోని గోవర్ధన్ గౌడ్ నివాస గృహంలో కలిసి గోవర్ధన్ గౌడ్‌ను మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘానికి చెందిన బొమ్మనవేణి నారాయణ,కోల పర్షయ్య,గడ్డి స్వైలాబ్,గడ్డి స్వైలాబ్,నిమ్మల కిషన్,నిమ్మల రాజయ్య,బొమ్మన వేణి సత్యం, బొమ్మన వేణి పర్షయ్య,ఈరవేణి చంద్రయ్య,కోల ఎల్లయ్య, కోల రామకృష్ణ,కోల నరేష్ తమ్మనవేణి చంద్రయ్య పాల్గొన్నారు.

# ముర్రు పాలతో బిడ్డ మెదడు అభివృద్ధి

**-ఇబ్రహింపట్నం ఐసిడిఎస్ సూపర్ వైజర్ శోభరాణి**



చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగస్టు (04) : ముర్రు పాలతో బిడ్డ మెదడు అభివృద్ధి చెందుతుందని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ఐసిడిఎస్ సూపర్ వైజర్ శోభరాణి అన్నారు. మంగళవారం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో గ్రామ సర్పంచ్ బద్దం గోఫి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో తల్లి పాలవారోత్సవాలు అంగన్వాడీ టిచర్లు నిర్వహించారు.ఈసందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత,తల్లి పాల వలన ఉపయోగాలపై అవగాహన జరిగింది పుట్టిన గంట లోపు తల్లి వీలైనంత త్వరగా ముర్రు పాలు పట్టించాలని, ముర్రు పాలు వలన బిడ్డ మెదడు అభివృద్ధి చెందుతుందని, వ్యాధులు రాకుండా కాపాడతాయని, వ్యాధి నిరోధక శక్తి పెంపొందించ బడుతుందని, తల్లి బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు పట్టించాలని, ఇతర పానీయలు ఇవ్వకూడదని, ఆరు నెలలు నిండిన తరువాత అదనపు ఆహారం ఇవ్వాలని, తల్లి పాలు కొనసాగిస్తూ ఆహారం పెట్టాలని,కనీసం 2సంవత్సరాలు తల్లి బిడ్డకు పాలు పట్టించాలని, తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లి బిడ్డల మధ్య అనుబంధం పెరుగుతుందని, తల్లి కి ఉపయోగాలు బిడ్డకు ఉపయోగాల గురించి వివరించారు. ఈకార్యక్రమం లో ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, అంగన్వాడీ టీచర్ లు ఇందిర,ప్రమీల, రమాదేవి, మంజుల,రాజకాల, భాగ్యలక్ష్మి,రాధ,ఎఎన్ ఎం లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు అన్నదానం చేసిన డాక్టర్ ఎస్.ఎం.హుస్సైనీ (ముజీబ్)



చురకలు ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 04 : తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీఎన్జీఓ) సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సైనీ (ముజీబ్) అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో పాటు వారి సహాయకులకు తన స్వహస్తాలతో భోజనాన్ని పంపిణీ చేశారు.తన తల్లిదండ్రులు అసదుద్దీన్, అన్వరున్నీసా స్మారకార్థం స్థాపించిన అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ప్రతివారం ఆసుపత్రిలో రోగుల కు అన్నదానం నిర్వహిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి చికిత్స కోసం వచ్చి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోగులు, వారి కుటుంబ సభ్యులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోంది.ఈ కార్యక్రమంలో టీఎన్జీఓఎస్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్. రాజ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఖలీద్ అహ్మద్, శంకర్, ప్రచార కార్యదర్శి శ్రీ వైదిక శాస్త్ర, ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి యూనిట్ అధ్యక్షుడు బి. శివకుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, హైదరాబాద్ జిల్లా ఏపీఆర్వో మహ్మద్ వహీద్, మహ్మద్ ముస్తఫా, మహ్మద్ హబీబ్ చావుష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడు తూ నిస్సహాయ స్థితిలో ఉన్న రోగులకు కడుపునిండా భోజనం అందించడం ఎంతో గొప్పసేవ అన్నారు. సమాజానికి తిరిగి కొంతైనా సేవ చేయాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యూనియన్ నాయకులు, సభ్యులు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం సంతోషకరమని, కష్టాల్లో ఉన్నవారికి చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. రోగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు యూనియన్ తరఫున ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని డాక్టర్ ముజీబ్ హామీ ఇచ్చారు.

### బండలింగాపూర్‌లో
## తల్లిపాల వారోత్సవాలు



చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 4 : తల్లిపాలు శిశువుకు సంపూర్ణ ఆహారమని,రోగనిరోధక శక్తిని పెంచడంలో ముర్రుపాలు అమృతంలా పనిచేస్తాయని ఎంపీడీఓ మహేందర్ పేర్కొన్నారు.మంగళవారం మండలం లోని బండ లింగాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సు గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ...తల్లి మరియు బిడ్డల మధ్య అనుబంధాన్ని బలపరిచే సహజసిద్ధమైన వరం తల్లిపాలని, చిన్నపిల్లలకు పుట్టిన మొదటి గంటలోనే ముర్రుపాలు పట్టించాలని తల్లిదండ్రుల కు అవగాహన కల్పించారు.అనంతరం ఈ పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనుగందుల లక్ష్మి సంజీవ్, ఉప సర్పంచ్ రాకేష్,జీపీఓ మల్లేష్, ఆశవర్కర్లు,ఐకెపి సిబ్బంది,వార్డు సభ్యులు,అంగన్‌వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి,గంగామణి,వెన్నెల,గ్రామ సిబ్బంది,తల్లులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

### ప్రైవేట్ విద్యాసంస్థల్లో
## ఫీజుల భారాన్ని తగ్గించాలి



చురకలు విలేకరి,మెట్‌పల్లి,ఆగస్టు 4 : తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అధిక ఫీజుల వల్ల విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని భారతీయ జనతా యువ మోర్చా మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు గోపిశెట్టి రమేష్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. బీజేవైఎం ఆధ్వర్యంలో చేపట్టిన ఫీజుల బకాయి, బీజేపీ లడాయి కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో దాదాపు 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు, 15,వేలకోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌ల బకాయి లపై ఆధారపడి ఉన్నారని గుర్తుచేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఫీజుల నియంత్రణకు చట్టం చేయడంతో పాటు,పెండింగ్ బకాయిల ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ ఉద్యమానికి మద్దతు తెలిపేందుకు ప్రత్యేక క్యూఆర్ కోడ్‌ను అందుబాటులో ఉంచామని, విద్యార్థులు, తల్లిదండ్రులు 091-8239523455 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి తమమద్దతు తెలియ జేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజే ప్రధాన ధ్యేయం

**-జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా**



**చురకలు విలేఖరి,వేములవాడ, ఆగస్టు, 04 :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ప్రధాన లక్ష్యం జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సంక్షేమమేనని జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా అన్నారు. అల్లం నారాయణ, సాగరన్న నాయకత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.రాజన్న సిరిసిల్లజిల్లా రుద్రంగి మండల ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని సభ్యులకు సభ్యత్వ రసీదులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులంతా ఐకమత్యంగా ఉండి తమ హక్కులు,సంక్షేమం కోసం సంఘటితంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.రుద్రంగి ప్రెస్ క్లబ్ బలోపేతానికి జిల్లా కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, రుద్రంగి ప్రెస్ క్లబ్ బాధ్యులు గసికంటి రాజు,కత్తి రాజు,గుగ్గిళ్ల తిరుపతి, తుమ్మనపెల్లి నరేందర్,పిసారి కిషన్, నెరెళ్ల శేఖర్,ఎల్లల నర్సారెడ్డి, లింగంపెల్లి గంగాధర్,దెగావత్ తిరుపతి, నంద్యాడపు శ్రీనివాస్, మండలోజి ఉదయ్, సుంచు అనిల్, తర్రె మునీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి తోడుగా నిలిచిన హుజూరాబాద్ డివిజన్ పోలీసులు

**-హుజురాబాద్ ఏసిపి మాధవి**



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 04 :** వీణవంక మండల పరిధిలోని మామిడాలపల్లి గ్రామానికి చెందిన కల్వల రాజ్ కుమార్ ఇటీవల విద్యుత్ షాక్ గురయ్యాడు.వీరికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.మంగళవారం హుజురాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యం లో డివిజన్ ఆఫీసర్స్,సిబ్బంది అందరూ కలిసి రూ.. 60 వేలు రాజ్ కుమార్ కుంటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ.. పేద కుటుంబంకి చెందిన వారు కాగా, రాజ్ కుమార్ పెయింటింగ్ వర్క్ చేసుకుంటూ తన యొక్క కుటుంబాన్ని పోషిస్తున్నారు.ఇదే క్రమంలో ఘన్ముక్లలో ఓ ఇంటికి పెయింటింగ్ చేస్తుండగా,పెయింటింగ్ వేసే రోలరు ప్రమాదవశాత్తు కరెంటు తీగకు తగిలి కరెంటు షాక్ కి గురి అయ్యి, నెల రోజులకు పైగా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తన రెండు కాళ్ళను,ఒక చేయిని కోల్పోయాడు. ప్రస్తుతం అతని కుటుంబం క్లిష్ట పరిస్థితుల్లో ఉందనీ అన్నారు. దాతలు ముందుకు వచ్చి కుటుంబం ఆదుకోవాలనికోరారు. ఎవరైనా దాతలు సహాయం చేయాలనుకున్నావారు. ఈ కింది ఫోన్ నెంబర్ 9284538616 ఫోన్ పే లేదా గూగుల్ పే చేయగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకట్,ఎస్సై ఆవుల తిరుపతి, ఎస్సై శేఖర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

### జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా

# "పద్మశాలి ప్రతిభా పురస్కారాలు - 2026"



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 4 :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కమాన్‌పూర్ మండల పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో "పద్మశాలి ప్రతిభా పురస్కారం - 2026" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపు బాపు తెలిపారు. ఆగస్టు 7వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటల కు కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామంలోని పద్మశాలి భవనంలో ఈ కార్యక్రమం జరుగు తుందని వారు పేర్కొన్నారు. గత ఆరు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి కమాన్‌పూర్ మండల పరిధిలో 10వ తరగతి పరీక్షల్లో 500 పైగా మార్కులు సాధించిన పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయ నున్నామని తెలిపారు. అదేవిధంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులకు "ఆత్మీయ సత్కారం" కూడా నిర్వహిస్తున్నామని వివరించారు. చేనేత వృత్తిని గౌరవించడం, పద్మశాలి విద్యార్థులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రముఖ పద్మశాలి నాయకులు హాజరవుతు న్నారని చెప్పారు. కావున మండలంలోని పద్మశాలికులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కుందారపు బాపు కోరారు.

# శిథిలావస్థలో ఉన్న ఇల్లును పరిశీలించిన తహసీల్దార్



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఆగస్టు 04 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సాన లలిత నివాసం ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శిథిలావస్థకు చేరుకుంది. ఇంటి పైకప్పు, గోడల నుంచి మట్టి పెల్లలు రాలుతుండటంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురవుతున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. లలితకు ప్రభుత్వ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేసి శాశ్వత నివాసం కల్పించాలని వారు అధికారులను కోరారు.మంగళవారం తహసీల్దార్ సుజాత, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు చందుపట్ల లక్ష్మారెడ్డి కలిసి లలిత ఇంటిని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఇంటి పరిస్థితి నివాసయోగ్యంగా లేకపోవడంతో తాత్కాలిక పునరావాసంగా డే కేర్ సెంటర్‌లో నివాస ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.లలిత తల్లి వృద్ధురాలు కావడంతో శిథిలావస్థలో ఉన్న ఇంట్లో నివసించడం ప్రమాదక రమని పేర్కొంటూ, ప్రభుత్వం మాన వతా దృక్పథంతో స్పందించి వారికి శాశ్వత గృహ సౌకర్యం కల్పించాలని స్థానిక నాయకులు కోరారు. ప్రస్తుతం కుటుంబానికి అవసరమైన సహాయ చర్యలు అందించే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**-ఏడుగురు పై కేసు నమోదు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగస్టు 04 :** ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలోని ఓ ఇంటిలో పేకాట (జూదం) నిర్వహిస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు నిన్న రాత్రి సుమారు 12.00 గంటలకు హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ గారు తన సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడి నిర్వహించారు.దాడి సమయంలో ఏడుగురు వ్యక్తులు ప్లేయింగ్ కార్డులతో జూదం ఆడుతూ ఉండగా వారిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి ప్లేయింగ్ కార్డులు మరియు నగదు రూ.4,050/- స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ గారు తెలిపారు.

# తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 4 :** తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరమని జూలపల్లి సర్పంచ్ పోల్దాసరి వనిత సాయికుమార్ అన్నారు. మంగళవారం కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వేముల సత్యనారాయణ ఉద్ధమారి పద్మ ఇరువుగుల రమేష్ బొల్లంపల్లి సంతోష్ కుమార్ ఇరుగు గురాళ్ల రాజు సొప్పరి సంతోష్ కుమార్ బండి శంకర్ అంగన్వాడి టీచర్లు తి గల పద్మ వేముల రాజకుమారి రాధా బుద్ధుల శారద మరియు తల్లులు అంగన్వాడి పిల్లలు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో తల్లిపాల గొప్పతనాన్ని మరియు ప్రాముఖ్యతను చెప్పడం జరిగింది.

# క్షేత్ర పర్యటనలో వరి నాట్లు వేసిన విద్యార్థులు



చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 04 : వీణవంక మండలం హిమ్మత్ నగర్ ఎంపి యుపిఎస్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు క్షేత్ర పర్యటనలో కరికులర్ ఆక్టివిటీస్ లో భాగంగా వరి నాట్లు వేయడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులకు రైతు యొక్క కష్టాన్ని తెలియజేయడం కోసం, పంట మొక్క నుంచి వరి ధాన్యం చేతికొచ్చే వరకు రైతు ఎంత కష్టపడతారు అనేది ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం విద్యార్థులకు వివరించారు. ఈ పర్యటనలో వార్డు సభ్యురాలు గుంపుల రమ, సీనియర్ ఉపాధ్యాయులు వేణు రవళి రజిత ప్రియాంక విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంథని పీఏసీఎస్ చైర్మన్ పదవి మిటుకు రామ్మూర్తిని వరించేనా !



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, ఆగస్టు 04 :** మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ పదవి భర్తీపై రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. ఇటీవల మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన మిటుకు రాములుకు పీఏసీఎస్ చైర్మన్ పదవి ఇవ్వనున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. మిటుకు రామ్మూర్తి కుటుంబం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కాలం నుంచి కాంగ్రెస్ పార్టీకి విధేయంగా పనిచేస్తూ వస్తోంది. మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు, ప్రస్తుత మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నాయకత్వంలో కూడా పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. మిటుకు రాములు ఎస్సీ (మాదిగ) సామాజిక వర్గానికి చెందిన నాయకుడని, మంథని నియోజకవర్గంలో ఆ వర్గం కాంగ్రెస్ పార్టీకి బలమైన అండగా నిలుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు తగిన నామినేటెడ్ పదవులు దక్కలేదనే నిరాశకు లోనవుతున్నారు. ఈసారి పీఏసీఎస్ చైర్మన్ పదవిని మిటుకు రాములుకు కేటాయించడం ద్వారా ఆ సామాజిక వర్గానికి న్యాయం చేసినట్లవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పీఏసీఎస్ చైర్మన్ పదవికి మిటుకు రాములు సరైన ఎంపిక అవుతారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆశాభావంతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా విధేయంగా పనిచేసిన మిటుకు రామ్మూర్తి కి గుర్తింపు దక్కాలని, ముఖ్యంగా ఎస్సీ (మాదిగ) సామాజిక వర్గానికి ఈసారి అవకాశం కల్పించాలని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును కోరుతున్నారు.

## టైలరింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్, ఎంపీడీవో



**చురకలు ప్రతినిధి,హనుమకొండ ఆగస్టు 04 :** దామెర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని మంగళవారం రోజున జిల్లా అడిషనల్ కలెక్టర్,ఎంపీడీవో,స్వయం సహాయక సంఘాల పర్యవేక్షణ అధికారులు సీసీలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్శనలో భాగంగా మహిళలకు అందిస్తున్న కుట్టు శిక్షణ తీరును,వారి నైపుణ్యాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి మరియు స్వయం ఉపాధి పొందడానికి ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అడిషనల్ కలెక్టర్ తెలిపారు.కేంద్రంలో సౌకర్యాలు, శిక్షణ పొందుతున్న మహిళల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ,అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్‌తో పాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారి,డీపీఎం,ఏపీఎం,సీసీలు శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేనలో జోరుగా చేరికలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 04 :** తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)లో పట్టణాలు, మండలాలు, గ్రామీణ ప్రాంతాల నుంచి చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. మంగళవారం మెట్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రఘు ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కోరుట్ల పట్టణానికి చెందిన మైనార్టీ నాయకుడు ఎం.ఎ. మజీద్ తెలంగాణ రక్షణ సేనలో చేరగా డాక్టర్ రఘు పార్టీ కండువా కప్పి ఆయనను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అజార్ , సుఖేందర్ గౌడ్, లింగాపెల్లి సంజీవ్, రాజన్న, ముఖీమ్, తోట శ్రీనివాస్, గంగాధర్, వెంకటేష్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ నియోజకవర్గంలో బీజేపీకి షాక్

**-బీఆర్ఎస్‌లోకి ముగ్గురు సర్పంచ్‌లు**

**-కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక**



**చురకలు ప్రతినిధి హుజూరాబాద్ ఆగస్టు 4 :** హుజూరాబాద్ నియోజక వర్గంలో బీజేపీకి భారీ షాక్ తగిలింది. ఇల్లంతకుంట మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు మంగళవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.హైదరాబాద్ లో నందినగర్ నివాసంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బిజెపిలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అనుచరులుగా ఉన్న సిరిసేడు సర్పంచ్ కుమార్, వంతడుపుల సర్పంచ్ రాజేష్, టేకుర్తి సర్పంచ్ శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ సర్పంచులకు, నాయకులకు స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ లో చేరినసర్పంచ్‌లు మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధి, సంక్షేమం ప్రజల మనసుల్లో ఇప్పటికీ చెక్కు చెదరలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బీజేపీ కూడా ప్రజాసమస్యలను పట్టించుకోకుండా రాజకీయాలకే పరిమితమైందని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలనలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని,గ్రామస్థాయిలో ఆ రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత మంది నాయకులు,ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు.కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారం లోకి రావాలని ప్రజలు కోరుకుంటు న్నారని అన్నారు.నియోజక వర్గంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన నిలుస్తున్నా రని, ఆయన నాయకత్వంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు.నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలం రోజురోజుకూ పెరుగుతోందని,రాబోయే రోజుల్లో కాంగ్రెస్, బీజేపీల నుంచి మరిన్ని చేరికలు ఉంటాయని జోస్యం అని చెప్పారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాజీ ఎంపీపీ వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రజారోగ్య విభాగంలో హెల్త్ అసిస్టెంట్లను క్రమబద్ధికరించండి

**-ముజాహిద్ హుస్సేన్**



**చురకలు విలేఖరి,కరీంనగర్, ఆగస్టు, 04 :** రాష్ట్ర ప్రజారోగ్య విభాగంలో డైరెక్టేట్ ఆఫ్ హెల్త్ లో పనిచేస్తున్న 837 మందికి పైగా హెల్త్ అసిస్టెంట్లు సర్వీసును సర్కారు కాంట్రాక్ట్ నుంచి క్రమబద్ధీకరించిన విభాగంలోని కొందరు అధికారులు తీరు వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. వీరి పోస్టులను 2023లో క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది మూడు ఏళ్లు సర్వీస్ గడిచినప్పటికీ కూడా రెండవ ఇంక్రిమెంట్ కు మోక్షం లేదు. ప్రజారోగ్య విభాగంలో కొందరు అధికారుల అలసత్వం వల్ల ఇప్పటికే క్రమబద్ధీకరణ జరిగిన ఉద్యోగులకు ఆ శాఖ నుంచి ఉత్తర్వులందకపోవడం గమనార్హం.వీరితో పాటు హెల్త్ అసిస్టెంట్ల ధ్రువపత్రాల్లో న్యాయపరమైన చిక్కులు ఉండటంతో ఈ అంశం న్యాయశాఖకు పంపించినమని కుంటి సాకు చెపుతున్నారు. హెల్త్ అసిస్టెంట్లు కార్యాలయ చుట్టూ చెప్పులు అరిగేటట్టు తిరగటంతో క్లారిఫికేషన్ కొరకు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళామని క్లారిఫికేషన్కు రాశామని ఆ శాఖ విభాగ అధికారులు చెబుతున్నారు బాధితులు వాపోతున్నారు. 837 మందిలో కొందరి అభ్యర్థులకు న్యాయపరమైన అంశాల్లో చిక్కులు ఉండవచ్చు... కొందరి వల్ల మొత్తం 837 మందిని రెగ్యులరేషన్ చేయకపోవడం చాలా బాధాకరమైన విషయం ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి 837 మందిలో విడివిడిగా రెగ్యులర్ చేయాలని హెల్త్ అసిస్టెంట్లు కోరుతున్నారు ఉమ్మడిగా చేయటం ఉమ్మడిగానే చేస్తామని కొందరి అభ్యర్థుల వల్ల మొత్తం 837 మందికి రెగ్యులరేషన్ చేయక ఆపక ఆపడం ఎంతవరకు న్యాయమని ఎంతవరకు సమంజసం అని హెల్త్ అసిస్టెంట్లు వాపోతున్నారు.ఉన్నదధికారుల పై చర్యల వల్ల తమ ఇంక్రిమెంట్లు ఆగిపోయాయని ప్రొబేషన్ డిక్లేర్ ఆగిపోయిందని సర్వీసు రెగ్యులరేషన్ కావడం లేదని ప్రమోషన్లలో చాలా నష్టపోతున్నామని ఇప్పటికే రిటైర్మెంట్ వయసు దగ్గరపడి 58 సంవత్సరాలు నిండి రిటైర్మెంట్ కు దగ్గరున్న ఉన్న హెల్త్ అసిస్టెంట్లకు న్యాయం చేస్తూ వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి హెల్త్ అసిస్టెంట్లను ప్రొఫెషన్ డిక్లేర్ చేసి రెగ్యులర్ రెగ్యులర్ చేయాలని తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సీఎం రేవంత్ రెడ్డికు,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర నరసింహకు,చీఫ్ సెక్రటరీ సంజయ్ లకు వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్. క్రిస్టినా జె చాగుకు, బీసీ ఎస్సీఎస్టీ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

# పొంగి ప్రవహిస్తున్న పాల్వంచ గోరింటాల వాగులు

**-ఎగువ మానేరు సింగసముద్రంలోకి చేరుతున్న వరద నీరు**

**హర్షం వ్యక్తం చేస్తున్నా..రైతులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 04 :** సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి కూడెల్లి,తూంపల్లి కొండాపూర్ పరి వాహక ప్రాంతాల నుండి వరద నీరు రావడంతో అటు కూడెల్లి ఇటు పాల్వంచ గోరింటా వాగులు ఉదృతంగా ప్రవహిస్తుండడంతో అటు ఎగువ మానేరులోకి ఇటు సింగసముద్రంలోకి వరద నీరు భారీగా చేరుతుంది. ఎలినోవా ప్రభావంతో ఈసారి వర్షాలు లేవు చెరువు కుంటలు ప్రాజెక్టులు నిండవు కరువు ఏర్పడే పరిస్థితులు ఉన్నాయంటూ శాస్త్రవేత్తలు పంచాంగ కర్తలు ప్రభుత్వం వ్యవసాయ అధికారులు హెచ్చరికలు జారీ చేయడంతో పాటు అరుతడి పంటలు వేసుకోవాలి పంటల మార్పిడి జరగాలని తేల్చి చెప్పడంతో ఆందోళ నకు గురైన రైతులు నిరాశకులోన య్యారు,మూలిగే నక్కపై తాటి పండు రాలిన చందంగా పరిస్థితులు మారడంతో సోమవారం కురిసిన భారీ వర్షం ఈ ప్రాంత రైతాంగానికి ఆశలు కల్పించాయి. వర్షాలకు ఎగువ మానేరు తో పాటు సింగసముద్రము తో పాటు చెరువులు కుంటలన్ని నిండి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన వరి పత్తి పంటలు సమృద్ధిగా పండే అవకాశాలు ఉన్నాయని ఈ ప్రాంత రైతాంగం సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. సోమవారం కురిసిన భారీ వర్షానికి మద్దిమల్ల రాయిన్ చెరువు జంపన చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయి.



# పార్టీ బలోపేతంలో యువత ముందుండాలి

**-సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి**
**-జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్**



చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 4: కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యువత కీలక పాత్ర పోషించాలని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్ అన్నారు.మంగళవారం రాయికల్ పట్టణంలో పట్టణ,మండల యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ యువతకి అవకాశాలు కల్పిస్తుందని కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అర్హులైన వారికి చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు.రాజకీయాల్లో యువత చురుకైన పాత్ర పోషించాలని ప్రతి యువకుడు ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి రావాలని సూచించారు. యువత తమ ప్రతిభ,సేవా దృక్పథం, నిబద్ధతతో ప్రజలకు చేరువై పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారం లో భాగస్వాములు కావడంతో పాటు సామాజిక సేవలో ముందుండాలని కోరారు.దేశాభివృద్ధి,రాష్ట్ర ప్రగతిలో యువశక్తి కీలకమని పార్టీ బలోపేతానికి యువత ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ యువతకు సముచిత ప్రాధాన్యతతో పాటు నాయకత్వ అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు.రానున్న ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల్లో యువత చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ బలుస సాయి,అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ కర్నె భూమా రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివ,రాయికల్ పట్టణ యూత్ నాయకులు అల్లె పురుషోత్తం,అనుమల్ల చింటూ,కాశిరెడ్డి సంజీవ్,మోర చైతన్య, గుండేటి రూపేష్,నరంశెట్టి మనోజ్,గట్టు బంటు,సింగని వరుణ్,శ్రీరాముల సాయి ,పడిగెల నరసింహ,కొత్తపెల్లి అరవింద్, శివ,శ్రీకాంత్, సాయి, హరీష్, జలపతి, మధు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తవ్వకాలే ఇద్దరు విద్యార్థుల మృతికి కారణం

**-విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలి**
**-మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



**చురకలు విలేకరి, మల్యాల, ఆగస్టు 4 :** జగిత్యాల జిల్లా మల్యాల బీసీ హాస్టల్కు చెందిన ఇద్దరు విద్యార్థులు కుంటలో మునిగి మృతి చెందిన ఘటనపై ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్ వెనుక ఉన్న కుంట సహజంగా ఏర్పడింది కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగినట్లు తాను ఆరోపిస్తున్న అక్రమ మట్టి తవ్వకాల వల్ల భారీ గుంత ఏర్పడి, వర్షపు నీరు చేరడంతో అది ప్రమాదకర కుంటగా మారిందన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడిన వారితో పాటు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల భద్రతను పర్యవేక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని విమర్శించిన ఆయన, ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ వెనుక ప్రమాదకరమైన ప్రాంతం ఉన్నప్పటికీ కంచె ఏర్పాటు చేయకపోవడం, హెచ్చరిక బోర్డులు లేకపోవడం, విద్యార్థుల భద్రతపై పర్యవేక్షణ లోపించడం అధికారుల ఘోర నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఈ నిర్లక్ష్యం వల్లే ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. రాష్ట్రంలోని గురుకులాలు, వసతి గృహాలు, హాస్టళ్లలో విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని, వరుస ఘటనలు ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం కాకుండా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో పాటు ఇతర అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. అక్రమ మట్టి తవ్వకాలపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టి, సంబంధిత మాఫియా, అధికారుల పాత్ర తేలితే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరగకపోతే బీఆర్ఎస్ పార్టీ వారి తరఫున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హెచ్చరించారు.

# రాజాపూర్‌లో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**-డ్రగ్స్,సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 4 :** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రామగిరి మండలం రాజాపూర్ గ్రామంలో రామగిరి ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం ద్వారా బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంథని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బుద్దె స్వామి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్,మద్యం, సిగరెట్లు వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని విద్య, ఉపాధిపై దృష్టి సారించి తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని యువతకు పిలుపునిచ్చారు.సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, లక్కీడ్రా, బహుమతులు, బ్యాంకు ఖాతా ధృవీకరణ పేరుతో ఫోన్ చేసి ఓటీపీ లేదా వ్యక్తిగత వివరాలు అడిగే మోసగాళ్లను నమ్మవద్దని హెచ్చరించారు .ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ,బ్యాంకు వివరాలు,వ్యక్తిగత సమాచారం ఇతరులకు వెల్లడించరాదని సూచించారు. గ్రామాల్లో దొంగతనాలు,ఇతర నేరాల నివారణకు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అలాగే మూఢనమ్మకాల పేరుతో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఆర్థిక, శారీరక నష్టాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గంజాయి విక్రయించే వారు లేదా మత్తు పదార్థాలు సేవించే వారి గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని సీఐ హామీ ఇచ్చారు.అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్,త్రిబుల్ రైడింగ్,ర్యాష్ డ్రైవింగ్ వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడవద్దని సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాల నంబర్ ప్లేట్లలో ఎలాంటి మార్పులు చేయరాదని తెలిపారు.రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల ఈ-చలాన్ ద్వారా జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాజాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లెల్ల భాగ్యలక్ష్మి కొమురయ్య, ఉపసర్పంచ్ కళావేనా శ్రీకాంత్, గ్రామపెద్దలు, యువత,మహిళలు, గ్రామస్థులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణకే షీ టీం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 4 :** మహిళల రక్షణకే షీ టీమ్లు పనిచేస్తున్నాయని షీ టీం ఎస్సై లావణ్య అన్నారు. మంగళవారంరామగుండం సి. పి ఆదేశాల మేరకు, పెద్దపెల్లి షీ టీమ్ వారు, పెద్దపెల్లి లో వి హబ్ ట్రైనింగ్ సెంటర్ లోని మహిళలకు షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అందులో భాగంగా షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య మాట్లాడుతూ మహిళలు ఎలా ఉండాలి, పోక్సో యాక్ట్ గురించి, సోషల్ మీడియా ప్రభావం ఎలా ఉంది, ప్రవర్తన నియామవాలి గురించి తెలిపారు మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ గురించి తెలిపారు ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిఘా ఉంటుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు , అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్ కు డయల్ చేయాలని, అలాగే ఆన్లైన్ మోసాలకు గురైతే 1930 కి ఫోన్ చేయాలనీ, మహిళలకు ప్రయాణ సమయం లో ట్రావెలింగ్ సేఫ్టీ అప్ టి -సేఫ్ ఆప్ వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు, సురేష్, మౌనిక, స్నేహలత పాల్గొన్నారు.

## ఇంటి పన్ను నోటీసులు పంపిణీలో జాప్యంపై చైర్ పర్సన్ ఆగ్రహం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 4 :** జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలోని రెవెన్యూ విభాగాన్ని మంగళవారం మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటి పన్ను నోటీసులను ప్రజలకు పంపిణీ చేయకుండా కార్యాలయంలోనే నిల్వ ఉంచిన విషయాన్ని గుర్తించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ఆదాయ వృద్ధికి ఇంటి పన్ను వసూళ్లు అత్యంత కీలకమని, నోటీసులను సకాలంలో పంపిణీ చేయకపోవడం విధుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని చైర్పర్సన్ పేర్కొన్నారు. ప్రజలకు వెంటనే ఇంటి పన్ను నోటీసులను అందజేసి, బకాయిల వసూళ్లను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఆదాయ సేకరణను పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఇకపై ఇలాంటి జాప్యాలు పునరావృతమైతే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీలో మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, రెవెన్యూ అధికారి అజ్మతుల్లా, సంబంధిత అధికారులు ఉన్నారు.

## అల్ఫోర్స్‌లో పదవీ స్వీకార కార్యక్రమం



**చురకలు విలేకరి, మల్యాల, ఆగస్టు 4 :** మల్యాల ఎక్స్ రోడ్డులోని అల్ఫోర్స్ పాఠశాలలో మంగళవారం పదవీ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అండ్ కాలేజీల ఛైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎన్నికైన విద్యార్థులకు బ్యాడ్జీలు ప్రదానం చేశారు. ఆయన నాయకత్వ స్వరాన్ని వినిపించి విద్యార్థులందరినీ ప్రేరేపించారు. నేటి పిల్లలే రేపటి పౌరులు, అందువల్ల వారు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలను నేర్చుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెదురుతున్న నిరుపేదలకు ఆశల "గూడు" కల

## -హుజురాబాద్‌లో కలగా మిగిలిపోతున్న డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపిక

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

హుజురాబాద్ లో కోట్లాది రూపాయలు వెచ్చించి ఆరేళ్ల క్రితమే నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ నివాసాలు నిరుపేదలకు అందని ద్రాక్షగానే మిగిలిపోతున్నాయి. ప్రభుత్వం అందించే తమ సొంత గూటికి చేరుకుందామని ఆశగా ఆరేళ్లుగా ఎదురుచూస్తున్న అభాగ్యులకు నిరాశే ఎదురవుతోంది. ప్రభుత్వాల కూడు గూడు గుడ్డ నినాదంలో నిరుపేదల గూడు కల మాత్రం ఇక్కడ చెదిరిపోతోంది.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణంలోని సిరిసపల్లి రోడ్డులో 500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను జి ప్లస్‌వన్ ప్రాతిపదికన నిర్మించారు.వాటికోసం లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు. కానీ అటు అధికారులు గానీ ఇటు ప్రభుత్వం గానీ ఇప్పటివరకు స్పందించడం లేదు. కాలం వేగంగా గడిచిపోతున్నప్పటికీ.. లబ్ధిదారుల ఎంపిక పేరుతో అధికార యంత్రాంగం ఓ ప్రహసనానికి తెర తీశారు.



**ఏం జరుగుతోంది?**

లబ్ధిదారుల ఎంపిక పేరుతో గత ఆరేళ్లుగా అధికార యంత్రాంగం తాత్సారం చేస్తోంది. నిజానికి చాలామంది దినసరి కూలీలు.. నిరుపేదలు సొంత ఇల్లు లేని వారు, నివాస స్థలాలు లేని వారు కిరాయి ఇళ్లలో ఇబ్బందులు పడుతున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో వేలాది రూపాయలు కిరాయి పెట్టి నివసించే పరిస్థితి నెలకొంది. అయితే అటు ప్రభుత్వానికి ఇటు అధికారులకు లబ్ధిదారుల ఎంపికపై చిత్తశుద్ధి కొరవడింది. ఒక శాఖకు మరొక శాఖకు మధ్య సమన్వయం లేకుండా పోయింది. చాలామంది ఇటు రెవెన్యూ విభాగానికి అటు మునిసిపాలిటీకి గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. రెండు శాఖలు దరఖాస్తులపై విచారణ జరుపుతున్నాయి. చాలామంది ఇటు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ.. అటు మునిసిపాలిటీ కార్యాలయం చుట్టూ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. కళ్ళ ముందు క్వార్టర్లు కనిపిస్తున్నప్పటికీ అర్హులైన వారు వాటిని అందుకోలేని దుస్థితి.. మరోవైపు వేలాది రూపాయలు కిరాయిలు చెల్లించి బయట ఉండే పరిస్థితి చాలా కాలంగా నెలకొంది.

**నిజమైన లబ్ధిదారుల ఎంపిక జరిగేనా?**

లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు విచారణ ప్రారంభించారు. 360 డిగ్రీ ఎంక్వయిరీ చేస్తున్నారు. ఇందులో భాగంగా గతంలో తల్లిదశ్రీద్రుల తాతల కాలంలో వారి పేర్లపై ఉన్న ఆస్తులు యాప్ లో కనిపిస్తున్నాయి. తాము అన్ని ఆస్తులు అమ్ముకున్నామని తన వద్ద ఏమీ లేదని దిక్కుతోచని పరిస్థితుల్లో కూలీ చేసుకొని బతుకుతున్నామని ఆశావహులైన లబ్ధిదారులు చెప్తున్నారు. కాగా ఇళ్ల కోసం కొందరు పైరవీలు కూడా చేస్తున్నారు. ఇప్పటికే నివాస గృహాలు ఉన్నవారు కూడా ఇందులో ఉన్నారు. ఇలాంటి దరఖాస్తులను అధికారులు తిరస్కరించాల్సి ఉంది. రాజకీయాలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉంది.

**సౌకర్యాల కల్పన జరిగేనా?**

జి ప్లస్ వన్ డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం ఇప్పటికీ అసంపూర్తిగానే ఉంది. ఇంకా కొన్ని ఇళ్లకు తలుపులను బిగించాల్సి ఉంది. తాగునీటి సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేయాల్సి ఉంది. మామిడికాయ వసతులైన రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ కూడా నిర్మించాల్సి ఉంది. విద్యుత్తు సౌకర్యము కల్పించాల్సి ఉంది. మరోవైపు ఈ క్వార్టర్లు శిథిలావస్థకు చేరుతున్నాయి. ఇందులో పూర్తిస్థాయి మౌలిక అవస్థకుల కల్పనకు మరో రూ. మూడు కోట్లు అవసరమవుతాయని అంచనా.

**పారదర్శకంగా ఎంపిక జరగాలి**

అర్హులైన లబ్ధిదారులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం కన్నులు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. మరోవైపు తనకు ఇళ్ళు వస్తాయో లేదోనని మానసిక ఆవేదనకు ఆందోళనకు గురవుతున్నారు. కానీ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మాత్రం ఇంకా ఓ కొలిక్కి రావడం లేదు.ఈ వ్యవహారంలో మునిసిపాలిటీకి రెవెన్యూ శాఖకు మధ్య సమన్వయ కొరవడడం స్పష్టంగా కనిపిస్తోంది.సుదీర్ఘకాలంగా ప్రహసనంలా మారిన హుజురాబాద్ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి, అలాగే మౌలిక సదుపాయాల కల్పన కూడా పూర్తిచేసి అర్హులైన లబ్ధిదారులకు నివాస గృహాలు అందేలా చేయాలని, నిరుపేదల "గూడు" కలను నిజం చేయాలని పలువురు కోరుతున్నారు.

# రుద్రంగిలో మరో చారిత్రక అడుగు





## -రూ.42 కోట్ల అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌కు శంకుస్థాపన

**చురకలు ప్రతినిధి సిరిసిల్ల ఆగష్టు 04 :** విద్య,ఉపాధి సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి దిశగా రుద్రంగి మండల కేంద్రంలో మరో కీలక ముందడుగు పడింది.యువతకు ప్రపంచ స్థాయి సాంకేతిక నైపుణ్యాలు అందించి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రూ.42 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ పనులకు మంగళవారం పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఆధునిక సాంకేతిక శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణా కార్యక్రమాలు ఈ కేంద్రం ద్వారా అందుబాటులోకి రానున్నాయి.స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు పెరగడమే కాకుండా, రుద్రంగి ప్రాంతం సాంకేతిక విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని మంత్రి వివేక్ వెంకట స్వామి తెలిపారు. ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ రుద్రంగి అభివృద్ధి చరిత్రలో మరో మైలురాయిగా నిలవనుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ , కలెక్టర్ గరిమఅగ్రవాల్,ఎస్పీ మహేష్ బి గీతే తో పాటు పలువురు జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మొక్కజొన్నకు ఆకు తెగులు.. రైతుల్లో ఆందోళన

## - ఆకు తెగులుతో ఇక్కట్లు పడుతున్న రైతులు

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (04) :** సెద్యం చేసె రైతులకు ఎప్పుడు ఎదో ఓక్క అడ్డంకి వస్తునే ఉంది ఈసవత్సరం ఎలినినొ తొ సతమతం అయిన రైతు తమ వ్యవసాయ భుములలో వేసిన మెక్కజోన్న పంటకు చిడ పిడలతో సతమతం అవుతున్నాడు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండ,ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ, అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, ఎర్రపుర్ ,కేశాపుర్,కోజన్ కోత్తుర్ గ్రామాల్లో మొక్కజొన్న పంట 8వేల ఎకారాల లో వేశారు.పంటకు ఆకు మచ్చతెగులు సోకడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల నెలకొన్న వర్షాభావ పరిస్థితులు,అధిక ఉష్ణోగ్రతలు,వాతావరణంలో చోటుచేసుకున్న ఆకస్మిక మార్పుల ప్రభావంతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు చెబుతున్నారు.పచ్చగా కళకళలాడాల్సిన మొక్కజొన్న పంట ప్రస్తుతం ఆకులు ఎండిపోవడం, మచ్చలు ఏర్పడటం,మొక్కలు వాడిపోవడంతో వెలవెల బోతోంది. మండలంలోని అనేక గ్రామాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తుండగా,కొన్ని ప్రాంతాల్లో పంట పూర్తిగా ఎండిపోయినట్లు ,మరికొన్ని చోట్ల మొక్కలు పాక్షికంగా మాత్రమే పచ్చదనాన్ని నిలుపుకున్నాయి. మొక్కజొన్న ఆకులపై మొదట తెలుపు, గోధుమ రంగు మచ్చలు ఏర్పడి, అనంతరం అవి విస్తరించి మొత్తం ఆకు ఎండిపోతున్నట్లు రైతులు వాపోయారు. వ్యాధి తీవ్రత పెరగడంతో మొక్క ఎదుగుదల మందగించి దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని,ఇలాంటి సమస్య గతంలో పెద్దగా కనిపించలేదని, ఇది కొత్త రకమైన వ్యాధిలా అనిపిస్తోందని రైతులు పేర్కొన్నారు.ఇప్పటికే విత్తనాలు,



ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చుల రూపంలో భారీగా పెట్టుబడులు పెట్టామని, ప్రస్తుతం పంట పరిస్థితి చూస్తుంటే ఆ పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎండిపోతున్న మొక్కజొన్న పంటలను పరిశీలించాలని రైతులు కోరారు. వ్యాది, కి గల కారణాలను గుర్తించి తగిన సాంకేతిక సూచనలు,మందుల వినియో గంపై అవగాహన కల్పించడంతో పాటు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మెక్కజోన్న రైతులు కోరుతున్నారు.

**మెక్కజోన్న పంటకు తెగులు సోకింది**

**చెదలు తిరుపతి- రైతు యామపుర్**

మొక్కజొన్న పంటను ఎంతో ఆశతో సాగు చేశాను, ఆకు మచ్చ తెగులు కారణంగా పంట తీవ్రంగా దెబ్బతింటోంది.ఆకులపై మచ్చలు ఏర్పడి క్రమంగా మొక్కలు ఎండిపోతున్నాయి.ఇప్పటికే పెట్టిన పెట్టుబడులు తిరిగి వస్తాయో లేదో అన్న ఆందోళన నెలకొంది.వ్యవసాయ శాఖ అధికారులు పంటనుపరిశీలించి తెగులు నివారణకు అవసరమైన సూచనలు అందించాలి.

**రైతు పంట రక్షణ కోసం సుచనలు పాఠించాలి**

**వ్యవసాయ శాఖ అధికారి ఆకు రాజ్ కుమార్**

నిరంతర వర్షాలు, అనంతరం వచ్చిన ఎండ కారణంగా పంట పరిస్థితిని ఎప్పటీ కప్పుడు పరిశీలిస్తున్నాం. పంటలో నీరు నిల్వ ఉండడం వల్ల వేర్లకు ఆక్సిజన్ అందక పోషకాల గ్రహణం తగ్గి ఆకులు పసుపు రంగులోకి మారడం,ఎండిపోవడం,మొక్కలు వాడిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి,నిల్వఉన్న నీటిని పూర్తిగా బయటకు పంపిన తరువాత మాత్రమే 13:00:45 లేదా 19:19:19 10 గ్రామలను లీటరు నీటికి సూక్ష్మపోషకా లతో కలిపి ఆకులపై పిచికారీ చేయాలి, మొక్కలు వాడిపోవడం ,తెల్ల లక్షణాలు కనిపిస్తే కాపర్ ఆక్సీక్లోరైడ్ (సిఓసి)3 గ్రాములను లీటరు నీటికి పిచికారీ చేయాలి. సమస్యలు కొనసాగితే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలి.

# గడువులోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలి



## -వాల్గొండ గ్రామంలో రూ. 3 కోట్లతో పుష్కర ఘాట్లు, రహదారి నిర్మాణం -కలెక్టర్ బి. సత్యప్రసాద్

**చురకలు విలేకరి, మల్లాపూర్, ఆగస్టు 4 :** మల్లాపూర్ మండల పాత ధామ్ రాజ్ పల్లి గ్రామంలో నిర్మాణ దశలో కొనసాగుతున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను, వాల్గొండ గ్రామంలో చేపట్టబోయే రూ. 3 కోట్లతో రహదారి పనులను సంబంధిత అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లాపూర్ మండలంలోని పాత దామరాజపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం పనులను నాణ్యతతో వేగవంతం పూర్తి చేయాలని నిర్ధాశించిన గడువు లోపు వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అలాగే వాల్గొండ గ్రామంలో ఇతర అభివృద్ధి పనులతో పాటు ఆర్అండ్ బి రహదారి మీదుగా శ్రీ త్రికూట రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు, అక్కడి నుండి గోదావరి నది వరకు రూ.3 కోట్ల అంచనా వ్యయంతో రహదారి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే ఆలయానికి రానున్న పుష్కరాలకు వచ్చే భక్తులు, స్థానిక రైతులు, గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, పర్యాటకాభివృద్ధికి కూడా దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, చేపట్టే ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, ఈఈపిఆర్ లక్ష్మణ్ రావు, తహసీల్దార్ రాంచందర్, ఎంపిడివో శ్రీకాంత్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.